## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136


RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:03 సంచిక:279 సోమవారం 12-05-2025 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00





# అమరవీరుడికి

## అడుగడుగునా నీరాజనం..

స్వగ్రామానికి మురళీ నాయక్





2లో



●దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాను మురళీనాయక్‌కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు.

### మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయం: పవన్ కల్యాణ్



2లో

### అమర వీరుడు మురళీ నాయక్‌కు నివాళు లర్పించిన మంత్రులు లోకేశ్, అనగాని




2లో

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు..

# టాప్-10 ర్యాంకర్లు వీళ్లే..

**తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలురకే వచ్చాయి.**



హైదరాబాద్: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలురకే వచ్చాయి. మొదటి మూడు ర్యాంకులూ ఏపీకి చెందిన విద్యార్థులకు దక్కాయి.
పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్రకు మొదటి ర్యాంకు, నంద్యాల జిల్లా కోనాపురం వాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్యకార్తీక్‌కు మూడో ర్యాంకు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్‌కు నాలుగో ర్యాంకు లభించింది. మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ (మాదాపూర్)కు ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి (మాదాపూర్) ఆరో ర్యాంకు, రష్మిత్ బండారి (మాదాపూర్) ఏడో ర్యాంకు, బనిబ్రత మాజీ (బడంగ్‌పేట్)కు ఎనిమిదో ర్యాంకు, కొత్త ధనుష్‌రెడ్డి (హైదరాబాద్)కు తొమ్మిదో ర్యాంకు, కొమ్మ కార్తీక్ (మేడ్చల్)కు పదో ర్యాంకు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. పేజి 2లో

## మే 12న హాట్‌లైన్‌లో భారత్-పాక్ చర్చలు



మిగతాది 2లో

దిల్లీ: భారత్-పాక్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్‌లు పాల్గొననున్నారు.

## పాక్ దాడిచేస్తే.. వినాశకరంగా ప్రతిస్పందిస్తాం! - జేడీ వాన్స్‌తో మోదీ



పాకిస్థాన్ ఒకవేళ దాడి చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలిసింది.
భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ .. వీటికి ముగింపు పలికేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామంటూ అమెరికా ముందుకొస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల సంప్రదింపులు జరిపారనే వార్తలు వచ్చాయి. ఆ క్రమంలో పాకిస్థాన్ ఒకవేళ దాడి చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు అమెరికా మీడియా కథనం వెల్లడించింది.
ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చితే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీస్తుందని ప్రధాని మోదీ తో జేడీ వాన్స్ పేర్కొన్నట్లు తెలిసింది. దీనికి మోదీ బదులిస్తూ.. పాకిస్థాన్ ఎటువంటి దాడులు చేయకుంటే తాము కూడా సంయమనం పాటిస్తామని చెప్పినట్లు సమాచారం. "ఒకవేళ పాకిస్థాన్ ఏదైనా చేస్తే.. ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుంది" అని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు అమెరికా మీడియా కథనం వెల్లడించింది.

2లో

## బాధ పడకుర్రి.. మహేశ్‌ను ఇండియాకు రప్పించే బాధ్యత తీసుకుంటా : కేటీఆర్

రాజన్న సిరిసిల్ల : బాధ పడకుర్రి.. మహేశ్‌ను ఇండియాకు రప్పించి.. అన్ని విధాలా ఆదుకొనే బాధ్యత నేను తీసుకుంటా అని అతని కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు.



2లో

## సీఎం రేవంత్ ఇంట్లో ఎప్‌సెట్ ఫలితాలు విడుదల.. మండిపడ్డ

హైదరాబాద్ : టీజీ ఎప్ సెట్ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన ఇంట్లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎప్‌సెట్ ఫలితాలను తన జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి విడుదల చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంభావం,



2లో

# సంపాదకీయం

## ఉగ్రభూత పీచమణచగా

“పొరుగుదేశం నుంచి వచ్చి మన ఇంట్లో మనల్ని కొట్టి వెళితే చర్చలు అంటూ ప్రేమలేఖలు రాయడమేమిటి? మన మంత్రి అమెరికా వెళ్లి మా మీద దాడి జరిగిందని అక్కడ ఏడవడమేమిటి? ఎవరికి ఎలా సమాధానం చెప్పాలో అలాగే చెప్పాలి!”... గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక టీవీ షోలో చేసిన వ్యాఖ్యలు ఇవి! “అంతర్జాతీయ ఒత్తిళ్లను కూడా దృష్టిలో పెట్టుకోవాలిగా!” అని టీవీ వ్యాఖ్యాత అన్నప్పుడు “వంద కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంపై ఒత్తిళ్లు ఏమిటి?” అని కూడా మోదీ బదులిచ్చారు. ఇప్పుడు దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ దేశ భద్రతను తన చేతుల్లోకి తీసుకున్నారు. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధం చేసి ప్రతి దాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరు ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠను అమాంతం పెంచింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరూ ప్రతీకార వాంఛతో రగిలిపోయారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతి దాడులకు ‘ఆపరేషన్ సిందూర్’ అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనం! అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించిందా... లేదా మరేదైనా రూపంలో శరణుకోరిందా అనేది ప్రస్తుతానికి తెలియదు కానీ... శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామమే! అయితే... పాకిస్థాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతుడిగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. నాడు ఇందిర.. నేడు మోదీ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన రాత్రి పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. మన దేశం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసింది. అప్పుడే పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెండుసార్లు పాకిస్థాన్‌తో, ఒకసారి చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. 1971 తర్వాత భారత్%-%పాక్ మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటం, స్వల్ప స్థాయిలో దాడులు చేసుకోవడం మినహా పూర్తి యుద్ధం జరగలేదు. 1971లో జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు అరవై ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా పూర్తిగా తెలియదు. అప్పుడు దేశ మంతటా బ్లాక్ ఔట్ పాటించారు. సైరన్ మోతలతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతికారు. అప్పుడు దివంగత ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉండగా ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉన్నారు.

ఇద్దరూ శక్తిమంతమైన నాయకులే! 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి

## అమరవీరుడా! ఇక సెలవు



**జనసముద్రంన్యూస్, మే 11, సత్య సాయి జిల్లా**

అమరవీరుడు , భారత మాత ముద్దు బిడ్డ మురళి నాయక్ అంత్యక్రియలు ఆదివారం ఉదయం పూర్తయ్యాయి. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండా లో ప్రభుత్వ అధికారుల లాంఛనాలు తో వీరజవాను మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి అయ్యాయి.

మురళీనాయక్ కుటుంబం వద్దకు మంత్రులు పవన్, లోకేశ్, సవిత, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఇతర ప్రముఖులంతా హాజరయ్యారు. వీరజవాన్ మురళీనాయక్?కు నివాళు లర్పించారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు.

### మురళీనాయక్ తండాగా మారుస్తాం : నారా లోకేష్

మురళీనాయక్ కుటుంబా నికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరఫున అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

మురళీనాయక్ పార్థివదే హానికి నివాళులర్పించ డానికి వచ్చిన మంత్రి లోకేశ్, మురళి నాయక్, కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అదే విధంగా జిల్లాలో మురళీనాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

అంతేకాకుండా మురళీ నాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించినట్లు లోకేశ్ అన్నారు.గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు కల్లితండాను మురళీనాయక్ తండాగా మారుస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

చిన్న వయసులో మురళీనాయక్ మృతి బాధాకరమని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## అమరవీరుడికి అడుగడుగునా నీరాజనం..

మొదటిపేజీ తరువాయి

సరిహద్దుల్లో దేశ మాత కోసం పోరాడుతూ వీరమరణం పొందిన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన మురళీనాయక్‌కు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. బెంగళూరు విమానాశ్రయంలో మురళీనాయక్ భౌతికకాయానికి గౌరవ వందనం చేస్తున్న మంత్రి సవిత

గోరంట్ల, సరిహద్దుల్లో దేశ మాత కోసం పోరాడుతూ వీరమరణం పొందిన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన మురళీనాయక్‌కు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. ప్రతి గ్రామం, కూడలి వద్దకు వేలసంఖ్యలో చేరుకుని కన్నీటితో వీడ్కోలు పలికారు. శనివారం మధ్యాహ్నం బెంగళూరు తరలించిన మురళీనాయక్ భౌతికకాయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు అప్పగించారు. గౌరవ వందనం అనంతరం సుమారు నాలుగు గంటల సమయంలో విమానాశ్రయం నుంచి మంత్రి సవిత పర్యవేక్షణలో పెద్ద కాన్వాయ్‌గా బయలుదేరి 6.30 గంటలకు రాష్ట్ర సరిహద్దును చేరుకున్నారు. కర్ణాటకలోనూ అన్ని ప్రాంతాల్లో విపరీతంగా జనం తరలివచ్చారు. గోరంట్లలో మధ్యాహ్నం నుంచి జాతీయ జెండాలు, మురళీనాయక్ చిత్రపటాలతో యువకులు ద్విచక్రవాహన ర్యాలీలు, ప్రదర్శనలు కొనసాగించారు. కొడికొండ చెక్‌పోస్టు, పాలసముద్రం, గోరంట్ల మీదుగా రాత్రి తొమ్మిది గంటలకు అమరవీరుని భౌతికకాయాన్ని కళ్లితండాకు తీసుకొచ్చారు. చిలమత్తూరు, గోరంట్ల మండలాల పరిధిలోని పలు కూడళ్లలో అమరవీరుని రాక కోసం మూడు నాలుగు గంటలకు పైగా వేలాది మంది నిరీక్షించారు.

జవాన్ మురళీనాయక్‌కు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయం: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

గోరంట్ల: దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాను మురళీనాయక్‌కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు వెళ్లి జవాను భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. మురళీనాయక్ తల్లిదండ్రులను ఆయన ఓదార్చారు.

కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉంటాయని భరోసా కల్పించారు. వారికి రాష్ట్రప్రభుత్వం తరఫున రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆయన స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మురళీనాయక్ కుటుంబానికి ఐదెకరాలతో పాటు 300 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయించారు.

వీరజవాను కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని పవన్ హామీ ఇచ్చారు. ఇంకా ఎలాంటి సాయం కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మురళీనాయక్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

ముగిసిన వీర జవాను అంత్యక్రియలు

సత్యసాయి జిల్లా కల్లితండాలో వీరజవాను మురళీ నాయక్ అంత్యక్రియలు ముగిశాయి. అంత్యక్రియల్లో మంత్రులు నారా లోకేశ్ , అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, అనిత, సవిత, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, స్థానికులు పాల్గొని నివాళి అర్పించారు.

## అమర వీరుడు మురళీ నాయక్‌కు నివాళు లర్పించిన మంత్రులు లోకేశ్, అనగాని

మొదటిపేజీ తరువాయి

దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాను మురళీనాయక్‌కు మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, అనిత నివాళులర్పించారు

గోరంట్ల: దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాను మురళీనాయక్‌కు మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సవిత, సత్యకుమార్ నివాళులర్పించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు వెళ్లి జవాను భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. మురళీనాయక్ తల్లిదండ్రులను లోకేశ్ ఓదార్చారు. జవాను పార్థివదేహం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆయన సెల్యూట్ చేశారు. కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని లోకేశ్ భరోసా ఇచ్చారు. వీరితో పాటు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, కందికుంట ప్రసాద్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి తదితరులు జవాను భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

## పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనూ ‘భారత సేన గర్జించింది’ - రాజ్‌నాథ్

**భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.**

ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులతోపాటు భారత వ్యతిరేక శక్తులపై మన సైన్యం ప్రతీకారం తీర్చుకుందన్నారు. భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందన్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లో బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఉగ్ర శక్తులకు భారత్ దీటుగా బదులిస్తుందన్నారు. ఈ ఆపరేషన్ ఉగ్రవాదంపై పోరులో దృఢ సంకల్పంతోపాటు మన సైనిక శక్తి సామర్థ్యాలను చాటిచెప్పిందన్నారు. పహల్గాం బాధితులకు న్యాయం చేకూరిందన్నారు. పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని, కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసిందన్నారు.

## మే 12న హాట్‌లైన్‌లో భారత్-పాక్ చర్చలు

మొదటిపేజీ తరువాయి

కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్త వాతావరణం తగ్గించడం వంటి కీలక అంశాలు ప్రస్తావనకు రానున్నాయి.

శనివారం మధ్యాహ్నం 3.35 గంటలకు భారత్ డీజీఎంవోతో పాకిస్థాన్ డీజీఎంవో హాట్ లైన్‌లో మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపాదించి.. వెంటనే అమలు చేద్దామని కోరారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చిందని భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. మరోవైపు కాల్పుల విరమణ ప్రకటించిన కొన్నిగంటల్లోనే పాక్ సైన్యం ఉల్లంఘించింది.

## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు.. టాప్-10 ర్యాంకర్లు వీళ్లే..

మొదటిపేజీ తరువాయి

అగ్రికల్చర్-ఫార్మాలో..

అగ్రికల్చర్-ఫార్మా ఫలితాల్లో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డికి మొదటి ర్యాంకు వచ్చింది. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య (కరీంనగర్)కు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన అక్షిత్‌కు మూడో ర్యాంకు లభించాయి. సాయినాథ్ (కొత్తకోట, వనపర్తి)కు నాలుగో ర్యాంకు, బ్రాహ్మణి (మాదాపూర్)కి ఐదో ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు ఆరో ర్యాంకు, అఖిరానందన్‌రెడ్డి (నిజాంపేట)కు ఏడో ర్యాంకు, భానుప్రకాశ్‌రెడ్డి (సరూర్‌నగర్)కి ఎనిమిదో ర్యాంకు, శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ)కు తొమ్మిదో ర్యాంకు, అద్దుల శశికరణ్‌రెడ్డి (బాలాపూర్)కి పదో ర్యాంకు వచ్చాయి.

### మే 12న నాగార్జున సాగర్ కు మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్..

## వెయ్యి మందితో బందోబస్తు

ప్రపంచ సుందరీమణుల రాకకోసం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. భద్రతా దృష్ట్యా బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్, ఏరియా డామినేషన్ బృందాల చేత విస్తృత తనిఖీలు నిర్వహించింది జిల్లా పోలీసు యంత్రాంగం. నాగార్జునసాగర్ లో దాదాపు వెయ్యి మంది సిబ్బందితో పటిష్ఠ బందోదుస్తుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

వివిధ దేశాల నుంచి సుందరీమణులతో పాటు ప్రతినిధులు వస్తున్నందున ఎలాంటి అవాంఛనీయా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. బుద్ధవనం సందర్శన ప్రాంతాలలో డ్రోన్ల పై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు.

ఇప్పటికే బుద్ధవనంతో పాటు అతిథులు రెస్ట్ తీసుకోవడానికి విజయ విహార్ గెస్ట్ హౌస్ ను అందంగా తయారు చేసింది పర్యటకశాఖ. ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తూ అన్ని అంశాలను మానిటరింగ్ చేస్తున్నారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవార్.

## బాధ పడకుర్రి.. మహేశ్‌ను ఇండియాకు రప్పించే బాధ్యత తీసుకుంటా : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం పోయి, అక్కడ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మండేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంద మహేశ్ కుటుంబాన్ని పరామర్శించారు.

సౌదీ అరేబియా దేశంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్‌తో వీడియో కాల్‌లో మాట్లాడి, అధైర్య పడొద్దని, అండగా నేనుంటా అంటూ మహేశ్‌కు ధైర్యం చెప్పారు. మనోళ్ళను పంపించి నీకు అండగా ఉండే విధంగా అన్ని రకాలుగా చూస్తానని మహేశ్‌కు కేటీఆర్ తెలిపారు. సొంత ఖర్చులతో ఇండియాకు రప్పిస్తానని మహేశ్‌కు భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చుల పరంగా మహేశ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోడానికి ముందుంటానని హామీ ఇచ్చారు కేటీఆర్.

## ఉగ్రవాదంపై రాజీ లేదు.. పాక్‌ని తుడిచిపెట్టేసే సత్తా మనకు ఉంది: శిందే

ముంబయి: ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లో సహించదని.. ప్రపంచ పటం నుంచి పాకిస్థాన్‌ను తుడిచిపెట్టేసే సత్తా మన దేశానికి ఉందని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే అన్నారు. ఆదివారం ఆయన ముంబయిలో మీడియాతో మాట్లాడారు. నాలుగు రోజుల పాటు డ్రోన్, క్షిపణి దాడులతో సరిహద్దు ప్రాంతం దద్దరిల్లిన నేపథ్యంలో శనివారం భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజు శిందే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

ఉగ్రవాదంపై ఎట్టిపరిస్థితుల్లో రాజీ ఉండదని, దీన్ని సహించేది లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు గట్టి సందేశాన్నిచ్చారన్నారు. బాహ్య ముప్పును ఎదుర్కొనేందుకు భారత్ సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. ఈ ప్రపంచ పటం నుంచి పాక్‌ను తుడిచిపెట్టే సామర్థ్యం భారత్‌కు ఉందన్న శిందే.. మన దేశ దృఢమైన వైఖరిని చూసి పాకిస్థాన్ నేర్చుకోవాలన్నారు. తన సొంత పరిమితులేంటో తెలుసుకొని భారత్‌తో సంబంధాలు పెట్టుకోవాలన్నారు.భారత్-పాక్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్(%ణ+మీా%)లు పాల్గొననున్నారు.

## సీఎం రేవంత్ ఇంట్లో ఎప్‌సెట్ ఫలితాలు విడుదల.. మండిపడ్డ

మొదటిపేజీ తరువాయి

పాలన మీద, విద్యార్థుల మీద ఉన్న చులకన భావాన్ని తెలియజేస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి, మంత్రులు కూడా 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో పోటీ పరీక్షల ఫలితాలను తమ ఇంటి నుండి విడుదల చేయలేదు అని ఆయన గుర్తు చేశారు. అయితే కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి లేక జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి పాలన కొనసాగించే ఈ ముఖ్యమంత్రి, అటు పోలీసులను పని చేసుకోనివ్వడం లేదు, ఇటు అధికారులను పని చేయనివ్వడం లేదు. సెక్రటేరియట్ మొఖం చూడడం లేదు. ప్రజా పాలన అంటే ఇదేనా?? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎప్‌సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

# పేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగడానికి సిద్ధమవుతున్న ప్రవేట్ పాఠశాల యజమాన్యాలు ఆగడాలని అరికట్టాలి...

- శ్రీధర్ రెడ్డి తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు...

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ మే 11**
ఈ విద్యా సంవత్సరము ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ అనుమతులు, కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని.. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల దందాను ప్రారంభించాయని అయినా కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు అన్నారు ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని.. జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్బన్ లో, రూరల్ లో ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలని పెంచుకోవలసి వస్తే కలెక్టర్ మరియు డిఇఓ.. మరియు పేరెంట్స్ కమిటీ నిర్ణయ అధికారం మేరకు మాత్రమే ఫీజులు పెంచుకోవడానికి



"జీవో" నెంబర్ 42 సూచిస్తుందని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు అర్హత ఉందని దీన్ని ప్రతి సంవత్సరం తుంగలో తొక్కి పది నుండి 20% వరకు ఇష్టానుసారం ఫీజులు పెంచుకోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుందని దీనిపై ఈ విద్యా సంవత్సరం దృష్టి సారించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని దాంతోపాటు జిల్లా కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు లేని, స్కూల్ గ్రౌండ్, విశాలమైన తరగతి గదులు, వెంటిలేషన్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు సైన్స్ ల్యాబ్లు గ్రంధాలయాలు , అర్హత గల టీచర్స్, ఇట్లాంటి అంశాలలో విద్యా సంవత్సరం మానిటరింగ్ చేయాలని దాంతోపాటు జీవో నెంబర్ 1,10,92,42 .. ప్రభుత్వ జీవోలను పగడ్బందీగా అమలు చేసి... డీజీ, ఒలంపియాడ్, ఈటెక్నో, ప్రభుత్వ అనుమతి లేని తోక పేర్లను తొలగించాలని, ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఐఐటి నీట్ తప్పు డు ర్యాంకులతో ప్రచారం చేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అనుమతులేని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలల ముందు ప్రత్యక్షంగా ధర్నాలకు దిగుతామని వారు హెచ్చరించారు..

## డాక్టర్ జయప్రసాద్ కు మరో ఉత్తమ అవార్డు రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా అందజేత



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 11)**
తాండూర్ కి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జయప్రసాద్ కు మరో ఉత్తమ అవార్డు దక్కింది హైదరాబాద్ మణికొండ జేఆర్సీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన రాజ్ న్యూస్ ఛానల్ అద్వర్యంలో తెలుగు రాష్ట్రాల లో ఉత్తమ సేవలందించిన వైద్యులకు విస్సా ఆరోగ్య అవార్డుకు ఎంపికచెసారు.ఇందులో భాగంగ కార్యక్రమానికీ హాజరైన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఉత్తమ అవార్డులు పొందడం వల్ల పేదలకు,ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలని అందించే ఉత్సాహం నింపుతాయన్నారు.వైద్య వృత్తిలో ఉన్నంత వరకు తన వంతు సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

## ములకలపల్లి నరేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టి మట్టపల్లి కళ్యాణానికి స్వాములంతా పాదయాత్ర



**జనసముద్రం న్యూస్ మే12**
హుజూర్నగర్ నియోజకవర్గం అలవాల రవికుమార్ ఆర్సి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పీఠం స్వాములు ములకలపల్లి నరేష్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం ఇరుముడి మహోత్సవం వైశాఖ శుద్ధ పౌర్ణమి నాడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం 41 రోజులుదీక్ష పూర్తి చేసుకుని స్వాములు ఈరోజు ఇరుముడి కట్టుకుని మట్టపల్లికి పాదయాత్రగా బయలుదేరిన స్వాములు ములకలపల్లి నరేష్ గురు స్వామి

## రైతు జితేందర్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం ప్రభుత్వ చీప్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**జనసముద్రం ప్రతినిధి పెద్దెముల్ (మే 11)**
విద్యుత్ షాక్ సర్క్యూట్ తో చెరుకు తోట దగ్ధమైన ఘటనా స్థలాన్ని సందర్శించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పెద్దముల్ మండల కేంద్రంలో రైతు జితేందర్ రెడ్డి కి చెందిన మూడున్నర ఎకరాల చెరుకు తోట శనివారం సాయంత్రం విద్యుత్ షాక్ కి గురై పూర్తిగా కాలిపోయింది.ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న పట్నం మహేందర్ రెడ్డి హటాహుటిన చెరుకు తోటను సందర్శించారు.రైతు జితేందర్ రెడ్డి ని స్థానిక నాయకులు నర్సిములు తధితరులతో కలిసి పొలాన్ని సందర్శించారు. ప్రమాదానికి సంబంధించిన విషయాలని అడిగి తెలుసుకున్నారు. స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని వెంటనే కలెక్టర్ కు నివేదిక అందించాలని తాను కలెక్టర్ గారితో



మాట్లాడుతానని చెప్పారు. ప్రభుత్వం సహకరిస్తుందని అధైర్యపడవద్దని జితేందర్ రెడ్డి కి హామీ ఇచ్చారు. తాండూర్ ట్రాన్స్ కో డీఈఈ భాను ప్రకాష్,ఎడి తదితరులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. రైతు ప్రభుత్వంగా తాము రైతులకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని మహేందర్ రెడ్డి అన్నారు.

## సిపిఆర్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



- పెద్దేముల్ మండల కేంద్రంలో చిట్టెపు రాఘవేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**జనసముద్రం ప్రతినిధి పెద్దెముల్ (మే11)**
కీర్తి శేష్యులు చిట్టెపు ప్రకాష్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ ఇటీవలే మృతి చెందిన విషయాన్ని తెలుసుకోని వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రభుత్వ చీప్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వీరితో పాటు పెద్దేముల్ మండలం ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి,సీనియర్ నాయకులు కర్ణం పురుషోత్తం,మాజీ సర్పంచ్ కిషన్ రావు,జితేందర్ రెడ్డి,డివై నర్సిములు,మారేపల్లి మాజి సర్పంచ్ బల్వంతరెడ్డి,పడగల్ల బుజ్జమ్మ,నయీం,కుమ్మరి విట్టల్,ఎర్ర రవి,సత్తార్ ఖాన్,డబ్బుల నర్సిములు,బోడ బంధ్యప్ప తధితరులు పాల్గొన్నారు.

## తాండూర్ నియోజకవర్గంలో పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న ప్రభుత్వ చీప్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు మే (11)**
తాండూర్ లోని గగరాణి ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్య,తులసి గార్డేన్ మరియు వికారాబాద్ లోని ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఇట్టి కల్యాణ మహోత్సవం లో టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,గడ్డలి రవీందర్, బిర్కెట్ రఘు, భగవాన్, శివానంద్ మడపతి, సంకేత్, అయ్యుబ్, మెట్లి వెంకట్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న తాండుర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 11)**
కోస్గి పట్టణంలోని పంచాక్షరి ఫంక్షన్ హాల్,కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్,తాండూరు పట్టణంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ రాఘవపూర్ గ్రామంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విరితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సరూర్నగర్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు..!

- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..!?
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన డోంట్ కేర్
- అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు

**జనసముద్రం న్యూస్ హైదరాబాద్**
ప్రస్తుతం సరూర్ నగర్ సర్కిల్ ప్లానింగ్ లో లంచం అనే పెనుభూతం దయ్యంలా పట్టిపీడిస్తోంది. సర్కిల్ పరిధిలోని మధురపురి కాలనీలో ఒక బిల్డర్ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం చూసినప్పుడు వీరీ లంచావతారం ఏ స్థాయిలో విజృంభిస్తున్న స్పష్టంగా కనిపిస్తుంది. కాలకూట సక్కుబాయి పేరుపై స్టిల్ట్ ప్లస్ రెండంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకొని ప్రస్తుతం రెండు కమర్షియల్ ఫ్లోర్లు, మూడు అదనపు ఫ్లోర్లు పూర్తిగా ఆరు ఫ్లోర్ల అక్రమ కట్టడం దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరిస్తున్నారు ఈ దుర్మార్గపు టౌన్ ప్లానింగ్ విభాగం వారు. సుమారు పది లక్షల రూపాయలు లంచాల రూపంలో చేతులు మారినట్టు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రెండు ఫ్లోర్ల అనుమతి తీసుకొని ఆరు ఫ్లోర్ల నిర్మాణం చేపట్టారంటే వీరి అవినీతి బాగోతం పతాక స్థాయికి చేరిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇట్టి నిర్మాణంపై ప్రజావాణిలో మూడుసార్లు ఫిర్యాదు చేసిన దాన్ని సైతం లెక్కచేయకుండా అక్రమార్కులు ఇచ్చిన అవినీతి కట్టలకు పూర్తిగా లొంగిపోయారు దౌర్భాగ్యం టౌన్ ప్లానింగ్ విభాగం వారు. ప్రస్తుత ఈ ఆరు ఫ్లోర్లో నిర్మాణం చివరి దశకు చేరుకుని పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఆ బిల్డర్ పూర్తిగా అక్రమ నిర్మాణాలే చేపడుతూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నాడు. బిల్డర్ తో చేసుకున్న లోపాయకారి ఒప్పందంతో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ లంచం తీసుకొని ప్రజల ప్రాణాలు గాల్లో కలపడానికి సిద్ధమయ్యారు. అసలే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో అక్రమాలను తొలగిస్తుంటే సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ మాత్రం తమ సొంత జేబులు నింపుకుంటూ రాక్షసుల్ల తయారై ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ భవనంగా



రూపుదిద్దుకున్న ఈ నిర్మాణం పై సుమారు ఐదు లక్షల రూపాయలు కిరాయి రూపంలో వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం ఆ బిల్డర్ ప్రభుత్వానికి పెను సవాలుగా మారి ఇక ముందు సైతం తాను అక్రమ నిర్మాణాలే నిర్మిస్తానని ఎవరేం చేస్తారో వారి ఎంత చూస్తానంటూ చెలరేగుతున్నాడట. ఇలాంటి బిల్డర్ కు మరియు ఆ భవన యజమానికి బుద్ధి వచ్చే విధంగా వెంటనే ఈ అక్రమ కట్టడాన్ని కూకటివేళ్లతో కూల్చేసి అక్రమార్కులకు గుణపాఠం నేర్పాలని కాలనీవాసులు సర్కిల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజు లంచాలు అలవాటు పడి అది లేనిదే నిద్ర రావడం లేదని అధికారులు తమ నిస్సహాయతను పలువు దగ్గర వ్యక్తం చేయడం గమనార్హం. వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు చేపట్టి బుల్డోజర్ ట్రీట్మెంట్ ఇవ్వాలని స్థానికవాసులు కోరుకుంటున్నారు.ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని లేదంటే కోర్టు ద్వారా ఈ అధికారుల అవినీతి బాగోతం బయటపెట్టి వారి ఉద్యోగాలు ఊడిపోయేలా చేస్తామని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## ఏ ఎస్ జిఎంకె సేవా తపన అభినందనీయం



- తెలంగాణ రాష్ట్ర చీప్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- తాండూరులో చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం చైర్మన్ ముజీబ్ ఖాన్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు మే (11)**
సమాజంలో పెదలందరికి అభివృద్ధి చేయూత అందజేయాలని ఏ ఎస్ జిఎంకె చారిటబుల్ ట్రస్ట్ సేవా తపన అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర చీప్ వీపీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.తాండూరుకి చెందిన ముజీబ్ ఖాన్ అధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు గా నూతనంగా ఏర్పాటు చేసిన ఏ ఎస్ జిఎంకె చారిటబుల్ ట్రస్ట్ ను మహేందర్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరై ప్రారంభించారు.చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య సేవలు,ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరా మహేంధర్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి ప్రారంబించారు.సమాజానికి సేవ చేయాలని ముజీబ్ ఖాన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమములో టి పి సి సి సనన్వయకర్త కర్ణం పురుషోత్తం రావు నాయకులు డాక్టర్ సంపత్ కుమార్,ట్రస్ట్ సభ్యులు,మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల రవాణా

● అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 11

మహబూబాబాద్ జిల్లా గత వారం రోజుల నుండి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలిస్తూ ఎప్పటికప్పుడు రైతులు, కాంట్రాక్టర్స్, హమాలీలు, సంబంధితనీ సమన్వయ పరుస్తూ వేగంగా ధాన్యం రవాణా చేస్తున్నారు,అవసరం ఉన్నచోట లారీలను సిద్ధంగా ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కాంటావేసి తరలించడం జరుగుతుందనీ,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తగినన్ని



గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రతి ఒక్కరిని సమన్వయ పరుస్తూ కొనుగోలు చేస్తూ ధాన్యాన్ని తరలిస్తూ ఉన్నామని, వేసవి నేపథ్యంలో రైతులకు తల్లి సౌకర్యాలు కల్పించామని తెలిపారు, మరిపెడ క్లస్టర్ కు డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, కేసముద్రం క్లస్టర్ కు మనోజ్, మహబూబాబాద్ క్లస్టర్ కు రమేష్, జిల్లాస్థాయిలో సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ, ఐకెపి, పౌరసరఫరాల శాఖ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ కొనుగోలను వేగవంతం చేస్తున్నారని ఆయన అన్నారు,నెల్లికుదురు మండలంలో రామన్నగూడెం, నైనాల, బ్రాహ్మణ కొత్తపల్లి, పెద్ద వంగర, తొర్రూరు , మండలలో ప్రత్యేకంగా లారీలను కేటాయించి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ధాన్యం రవాణా కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సమన్వయ పరుస్తూ ఎలాంటి జాప్యం లేకుండా టెలిఫోన్ ద్వారా ఆదేశాలు ఇస్తూ పర్యవేక్షణ జరుగుతుందన్నారు

# మహిళా కాంగ్రెస్ నాయకురాలిని పరామర్శించిన పత్తి కృష్ణారెడ్డి.



జనసముద్రం న్యూస్ కరీంనగర్ మే 11

ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై కాలు విరుగగా వారి గ్రామం పాతర్లపల్లి కి వెళ్లి పరామర్శించిన పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు గారు,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత ప్రకృతి వైద్య శిబిరం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 11

మహబూబాబాద్ జిల్లా కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉచిత ప్రకృతి వైద్య శిబిరం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించబడినది .ఈ సందర్భంగా నేచర్ క్యూర్ డాక్టర్ జే.వి.యన్. చారి హాజరై ఆరోగ్యానికి సంబంధించిన యోగాసనాలు, ప్రాణాయామం విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ...... మన వాకర్ సభ్యులకు ఉచితంగా ప్రకృతికి సంబంధించిన వివిధ రకాల ఆరోగ్యకర అంశాలను నేర్పించడం చాలా సంతోషకరమని అన్నారు .ఈ కార్యక్రమంలో ఈ శిక్షణను వాకర్ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని తద్వారా మన ఆరోగ్యాలను కాపాడుకున్న వారము అవుతామని శిక్షణ ఇస్తున్నటువంటి డాక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నామి రెడ్డి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య కోశాధికారి సోమ విష్ణువర్ధన్, నల్లు దేవేందర్ రెడ్డి, శ్యామల శ్రీనివాసరెడ్డి, మధుసూదన్, మేడ వెంకటేశ్వర్లు ,పూజారి వెంకటేశ్వర్లు, మోహన్ ,వేముల రవీందర్, వాసం నాగేశ్వరరావు, ధనసరి పగడయ్య ,పరమాత్మ చారి, రవి, రామకృష్ణ, సజ్జన వెంకటేశ్వర్లు, శ్రీధర్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ కై జరిగే సమ్మెను జయప్రదం చేయండి

● దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.11)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-



మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేయాలని ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.ఆదివారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమావేశం పరమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు పట్టణాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పట్ల కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా అమలు చేయడం లేదని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టు కార్పొరేట్ విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీపరం చేస్తూ ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నదని,పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వల్ల వేతనాలు సరిపడక అనేక ఇబ్బందులు జరుగుతున్నాయని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం చెల్లించాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని,మహిళా కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని మోడీ విధానాలను వ్యతిరేకించాలని వారు అన్నారు.బిజెపి ప్రభుత్వం ఏళ్ల తరబడిగా మున్సిపల్ పట్టణాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ కాంటాక్ట్ కార్యక్రమంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా అమలు చేయడం లేదని కార్మిక చట్టాలు అమలు చేయకుండా,కనీస విత్తనాలు చెల్లించకుండా,కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని ఎన్నో ఆశలతో పనిచేస్తూ ఉన్నారని పోరాడి సాధించుకున్న ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,మహిళా కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని అధికారుల వేధింపులు ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కన్వీనర్ గందమల్ల మాతయ్య,నాయకులు యాదగిరి, రవి, కొండయ్య, రాజయ్య, యాదమ్మ, శ్యామల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి



జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే11)

తాండుర్ర్ పట్టణం లోని వినాయక కన్వేన్షన్,తులసి గార్దేన్,వీరశైవ ఫంక్షన్ హాళ్లలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గోని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి వీరితో పాటు ప్రముఖ వ్యాపారవేత్త శంకర్ యాదవ్ వికారాబాద్ జిల్లా మాజి జెడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్ తదితరులు పల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



● సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 11

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉంటుందని ఆర్థిక స్తోమత లేక మెరుగైన వైద్యం పొందిన వాళ్లకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన సర్ణం శివకుమార్ అనారోగ్య సమస్యల తో హాస్పిటల్ కి వెళ్లి వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సుమారు 38 వేల రూపాయల విలువచేసే చెక్కును యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్ ద్వారా లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని కష్టాల్లో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. లబ్దిదారులు తమ బాధలను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు వివరించగా స్పందించిన వెంకట్ వారికి సీఎంఆర్ ఆఫ్ చెక్కులను అందించడం సంతోషంగా ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అరవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్, ఎన్ ఎస్ యు ఐ మాజీ టౌన్ ప్రెసిడెంట్ మోరే అజయ్, నాయకులు అఖిలేష్. బన్నీ. సాయి నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ పోరు కెరటం కోనపురి రాములు వర్ధంతి స్తూపం ఘనంగా నివాళులు..



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

తెలంగాణ పోరు కెరటం, దాసిరెడ్డిగూడెం ముద్దుబిడ్డ కూనపూరి రాములు గారి 11వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలోని రాములన్న స్థూపం దగ్గర పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యకమంలో మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 17 సంవత్సరాలుగా మొక్కలు నాటుతున్నాను........

● నూతన గృహ ప్రవేశం రోజు మొక్కలు ఇచ్చిన...
● హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.....

మహబూబాబాద్ జిల్లా పత్రీజీ జన సముద్రం న్యూస్ మే 11



మహబూబాబాద్ జిల్లా కేంద్రం ఆదివారం చేవ్వుల ప్రభాకర్ నగర్లో నూతన గృహ ప్రవేశం జరుపుకుంటున్న గీసాగాని కుమార్. లక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి మొక్కలు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ..... ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం నా జీవితాన్ని అంకితం చేసి రోజు రోజుకు పెరిగి పోతుంన్నా వాతావరణ కాలుష్య తగ్గించేందుకు ఏదో ఒక సందర్భంగా మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి నిత్యం మొక్కలు ఇస్తున్నానని అన్నారు. గీసాగని కుమార్ అన్న కూడ ఒక మంచి సమాజిక సేవకుడు అని అన్నారు. వీరు లాక్ డౌండ్లో 2 వార్డులను దత్తత తీసుఅనిఒక్కరు కూడా ఇలాంటి సంప్రదాయాన్ని పాటించి మొక్కలు నటినట్లు అయితే మనకు సకాలంలో వర్షాలు కురుస్తాయని.స్వచ్ఛమైన గాలి.నీరు మనకు ఈ చెట్ల ద్వార వస్తాయని రాబోయే భావితరాల కోసం మన వంతు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేస్తూ మన పూర్వీకులు మనకు అందించిన స్వచ్ఛమైన పర్యావరణ మన కూడా వారికి ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు.తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా



భువనగిరి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుక్కదూగు పద్మ నర్సింహా ముదిరాజ్ గార్ల కుమార్తె వివాహానికి హాజరైన భువనగిరి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ కాంగ్రెస్ సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కానుకంటి ప్రేమ్ కుమార్ నాయకులు నాకోటి నగేష్ మోత్కుపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ మే 11



హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, పీసీసీ సభ్యులు శ్రీ పత్తి కృష్ణారెడ్డి గారి బంధువు కంకణాల రాజ్ కుమార్ రెడ్డి గుండెపోటుతో మరణించగా ఆదివారం రోజు పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి పరామర్శించారు..వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హుజూరాబాద్ గూడూరి స్వామి రెడ్డి,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మానుపాటి సూర్య ,వినోద్ రెడ్డి, చల్లూరి సమ్మయ్య తదితరులు ఉన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన డివిఆర్

● కుటుంబ సభ్యులకు తన వంతు ఆర్థిక సహాయం అందజేసిన ఎఫ్ ఎస్ సీ ఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (మే11)

పెద్దేముల్ గ్రామానికీ చెందిన బిర్గల నర్సయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పెద్దేముల్ మండలం ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులని ఓదార్చి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు తన వంతు ఆర్థిక సహాయంగా 5000 (ఐదు వేల రూపాయలు) అందజేసారు. విరితో పాటు విష్ణు అన్న యువసేన సభ్యులు పర్యాద కిరణ్ పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం - ఈనెల 20లోగా వివరాలు నమోదు చేసుకోండి



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 11.** అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన రైతులకు రూ. 20,000 ఆర్థికసాయం – పలు వివరాలు తెలిపిన అధికారులు ఎవరికి వర్తించదు అంటే: ఇప్పటికే పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 6,000ను రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ చేసింది. మిగిలిన రూ. 14,000 సాయాన్ని మూడు విడతల్లో కూటమి ప్రభుత్వం రైతులకు అందించనుంది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు ముందే ఈ సాయాన్ని అందించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశగా చర్యలు సైతం మొదలు పెట్టింది. ప్రజా ప్రతినిధులతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్?కమ్ ట్యాక్స్ చెల్లించేవారికి ఈ పథకం వర్తించదు.రైతు సేవా కేంద్రాలకు ఫైనల్ లిస్ట్: జిల్లా స్థాయిలో పరిశీలన పూర్తయిన తర్వాత వెబ్‌ల్యాండ్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పింపిస్తారు. అక్కడ నుంచి ఆర్‌జీఎస్‌కు పంపిన తరువాత, ప్రభుత్వ గైడ్?లైన్స్ ప్రకారం ఆధార్ అనుసంధానంగా అనర్హులను గుర్తిస్తారు. అనంతరం ఫైనల్ జాబితాను మళ్లీ రైతు సేవా కేంద్రాలకు పంపుతారు. అందులోని లబ్ధిదారులందరితో సంబంధిత అధికారులు ఈ–కేవైసీ చేపిస్తారు.లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత ఉంటుంది. ఇందుకోసం రైతుసేవా కేంద్రాల వారీగా వెబ్‌ల్యాండ్ డేటాను గ్రామ వ్యవసాయ సహాయకులతో పాటు మండల వ్యవసాయ అధికారి లాగిన్లకు ఇచ్చారు. వెబ్‌ల్యాండ్‌లో సర్వే నెంబర్లు, రైతు పేరు, భూమి విస్తీర్ణం రైతు సేవాకేంద్రాల్లో పరిశీలిస్తారు. అనంతరం వ్యవసాయాధికారి లాగిన్‌కు ఆ వివరాలను పంపిస్తారు. ఆ తర్వాత జిల్లా వ్యవసాయ అధికారికి వివరాలు వెళ్తాయి. వెబ్‌ల్యాండ్‌లో ఏమైనా తప్పులుంటే వాటిని సరిచేస్తారు. క్షేత్రస్థాయిలో అనర్హులను గుర్తించి లిస్ట్ నుంచి తొలగిస్తారు. అర్హులంతా తమ వివరాలను రైతుసేవా కేంద్రాల్లో తమ వివరాలను రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. 20వ తేదీలోగా నమోదు చేసుకోవాలి: అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఖరీఫ్ పెట్టుబడి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.రామారావు తెలిపారు. ఇప్పటికే పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతు సేవా కేంద్రంలో ఈనెల 20లోగా వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి కార్యకర్తలు. మాచర్ల ఎమ్మెల్యే.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 11.** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో తాళ్లపల్లి గ్రామానికి చెందిన వైసిపి పార్టీకి సంబంధించిన 20 కుటుంబాలు ఆదివారం నాడు (11.05.2025) వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది. వారి అందరిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సిహెచ్ ఓల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి : ఏ ఐ టి యుసి ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్





- **14వ రోజుకు చేరిన సమ్మె**

**జనసముద్రంన్యూస్, మే 11, పల్నాడు జిల్లా, నర్సరావుపేట** నర్సరావుపేట పట్టణంలో సిహెచ్ఓ లు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 14వ రోజుకి చేరుకుంది. ఈ సమ్మె లో పాల్గొన్న ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో గత 7 సంవత్సరాలుగా ప్రజలకు పంచాయితీ పరిధిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు ఆర్థికంగా,అర్థికేతర సమస్యల పరిష్కారం, రావాల్సిన బెనిఫిట్స్ కోసం చెప్పట్టిన సమ్మె 14వ రోజుకు చేరడం అయింది. డిమాండ్స్ అయిన 6 సంవత్సరములు ప్రతి చేసుకున్న సీహెచ్ఓస్ లను రెగ్యులర్ చేయడం, ఎన్ హెచ్ఎం 23% హైక్ అమలు చేయడం,ఇంక్రిమెంట్ పాలసీ ప్రారంభించడం, ఈపిఎఫ్ఓ బెనిఫిట్ ను పునరుద్ధరించడం, ఎక్స్ గ్రేషియా పాలసీ అమలు చేయడం,నిర్దిష్టమయిన జాబ్ చార్ట్ అమలు చేయడం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలు మరింత ఉద్రుతంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడతాం అని ఏపీఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.అదే విధంగా సమస్యల పరిష్కారం కోసం గౌరవ హెల్త్ మినిస్టర్ గారి దగ్గరికి పోతే ,జాబ్ తీసేస్తాం ,మీరు కాంట్రాక్టు ఉద్యోగులు అని బెదిరింపు దోరణిలో, సిహెచ్ఓ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మాటలను అసోసియేషన్ తరుపున ఖండిస్తున్నాం అని ,తన మాటలను వెంటనే వెనిక్కి తీసుకోవాలని,చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. జిల్లా నాయకులు సాగర్,రాము,అనుపమ,మస్తాన్,శివ, కోటి, కమల, మధు, భాగ్య, విక్రమ్, ఆసిఫ్, శ్రీనివాసరావు, గాంధీ స్మారక సమితి వ్యవస్థాపకులు ఈదర గోపీచంద్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదనవెంకటే, చక్రవాకం సత్యనారాయణ, రాజు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ మృతదేహానికి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఘన నివాళి.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 11.** జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పోరాడుతూ వీరమరణం పొందాడు ఏపీ జవాన్ మురళీ నాయక్. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన అతను జమ్మూక శ్మీర్‌లోని ఎల్‌ఓసీ వద్ద పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం (మే11) మురళీ నాయక్ స్వగ్రామంలో ఈ వీర జవాన్ అంత్యక్రియలు జరగనున్నాయి. జవాన్ వీర మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రగా ఢ సానుభూతి తెలిపారు. అలాగే ప్రభుత్వం తరఫున మంత్రి సవిత చేతుల మీదుగా రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. తాజాగా మురళీ నాయక్ కుటుంబానికి నందమూరి బాలకృష్ణ ఆర్థిక సాయం ప్రకటించారు. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉండేందుకు తన వంతుగా ఒక నెల జీతాన్ని ఇస్తున్నట్లు నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. రేపు ఉదయం బాలకృష్ణ మురళీ నాయక్ స్వగ్రామం కల్లితండాకు బాలయ్య వెళ్లనున్నారు. జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఈ ఆర్థిక సాయాన్ని వారికి అందజేయనున్నారు.మురళీ నాయక్ అంత్యక్రియల్లో పవన్ కల్యాణ్. బాలకృష్ణతో పాటు ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు జవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల జీతం రూ. 2.17 లక్షలను నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు మురళీ నాయక్ పార్థివ దేహాన్ని శనివారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి కల్లితండాకు తీసుకు వస్తున్న సమయంలో జై జవాన్ జై జవాన్ అంటూ రోడ్డు పొడవునా జనం నివాళులు అర్పించారు. ఆదివారం మురళీ నాయక్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించ నున్నారు. కాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మురళీ నాయక్ అంత్య క్రియల్లో పాల్గొననున్నారు. ఇప్పటికే ఆయన కల్లితండాకు చేరుకుని జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు .

## యుద్ధభూమిలో ఒలికిన ఆర్మీ జవాన్, మురళీ నాయక్ పోరాట పటిమ యావత్ దేశానికి గర్వకారణం: వజ్రం నాయక్

- **శ్రద్ధాంజలి ఘటించి, నివాళు లర్పించిన ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్**



**జన సముద్రం న్యూస్, మాచర్ల, మే 11, పల్నాడు జిల్లాబీ** భారత ఆర్మీ జవాన్, తెలుగుతల్లి ముద్దుబిడ్డ, సత్యసాయిజిల్లా, గోరంట్ల మండలం, కల్లితండా గ్రామానికి చెందిన మురళీ నాయక్ మృతి అత్యంత బాధాకరం అని మాచర్ల పట్టణంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలిగించి నివాళులర్పించారు. దాయాది దేశం పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీనాయక్ ఈ దేశానికి అందించిన సేవలు తెలుగువారికే గర్వకారణం యుద్ధభూమిలో ఒలికిన మురళీనాయక్ రక్తం భరతమాత నుదిటన అద్దిన కస్తూరి తిలకం భరతమాత ఒడిలో, యుద్ధం చేస్తూ ఒరిగిన ఈ తెలుగు సైనికుడికి నా జోహార్లు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్ సేవలను ఈ దేశం, ఈ రాష్ట్రం మరచిపోదు అని అన్నారు. మురళీనాయక్ మృతి పట్ల తీవ్ర సంతాపం, వారి కుటుంబ సభ్యులకు వజ్రం నాయక్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దేశ రక్షణలో మురళి చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోందనీ యువ జవాన్ పేరు చరిత్రపుటల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్, పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయడమే కాకుండా, దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని, ధైర్యాన్ని ఇనుమడింపజేసింది" అని పేర్కొన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత సైనిక బలగాలు తీసుకుంటున్న అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో భారతీయులందరూ ఏకతాటిపై నిలిచారని, దేశం మొత్తం సైన్యానికి అండగా ఉందని అన్నారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దేశ పౌరులందరూ ప్రభుత్వ మార్గదర్శకాలను, హెచ్చరికలను పాటించాలని సూచించారు. ఇలాంటి సమయాల్లోనే దేశ వ్యతిరేక శక్తులు పన్నే కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ భద్రతను పరిరక్షించుకోవడానికి పౌరులందరూ సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

## పలు శుభకార్యములకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి





**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.11)** జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు సరిత హనుమారెడ్డి కూతురు నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.రుద్రవెల్లి గ్రామ వాస్తవ్యులు పాండాల రమేష్ కూతురు నిశ్చితార్థానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బండారు ఆగమయ్యగౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆర్మీ జవాన్, తెలుగు తల్లి ముద్దుబిడ్డ మురళి నాయక్ మృతి అత్యంత బాధాకరం : దేశావత్ మల్లయ్య నాయక్





**జనసముద్రంన్యూస్, మే 11, వెల్దుర్తి మండలం.** యుద్ధభూమిలో ఒలికిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ పోరాట పటిమ యావత్ దేశానికి గర్వకారణం అని వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ కొనియాడారు. తెలుగు తల్లి ముద్దుబిడ్డ, భారత ఆర్మీ జవాన్ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం తల్లి తండా గ్రామానికి చెందిన మెఘావత్ మురళి నాయక్ మృతి అత్యంత బాధాకరమని పలనాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేశావత్ మల్లయ్య నాయక్ వీర జవాన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మాచర్లలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక .జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు.



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్ , మే 11.** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను మాచర్ల పట్టణంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. ఉదయం 10.00 గం.లకు నెహ్రూ నగర్ లోని వివియన్ గార్డెన్స్ నందు పీజీఆర్ఎస్ ప్రారంభమవుతుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తూ, ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నియోజక వర్గాల స్థాయిలో నిర్వహించదలిచామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే చిలకలూరి పేట, నరసరావు పేట నియోజక వర్గాల్లో పీజీఆర్ఎస్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పుడు మాచర్లలో పీజీఆర్ఎస్ అవకాశాన్ని నియోజక ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు ఎన్. ఆర్. ఐ, ట్రాన్స్పోర్ట్ అధినేత ఎన్ రమేష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్నదానం

- **బాల బాలికలకు పాదరక్షలు వితరణ**

**చిన్న ఓరంపాడు , జన సముద్రం న్యూస్ 12** ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందునేడు 12-05-2025 న వృద్ధులకు వృద్ధ మహిళలకు, వృద్ధ పురుషులకు దివ్యాంగులకు దివ్యాంగు పురుషులకు దివ్యాంగ మహిళలకు చిన్నారులకు బాలురల కు బాలికలకు మరియు ఆ దారిన వెళ్లే చిరు వ్యాపారులకు బాటచారులకు పాదచారులకు ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం ప్రముఖ ఎన్ . ఆర్.ఐ ట్రాన్స్పోర్ట్ అధినేత ఓబులు వారి పల్లి మండలం చిన్న ఓరంపాడు కమ్మ పల్లె వాస్తవ్యులు నాగినేని. రమేష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అద్భుత అన్నదానం జరిపిస్తున్నట్లు %౮% బాల బాలికలకు పాదరక్షలు వితరణ చేస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం. రఘురామయ్య ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. ఇలాగే పుట్టినరోజులు మరియు పెళ్లి రోజులు మరియు ఏ ఇతర సౌకర్యాలైన అన్నదానం జరిపించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755, 8501005384, 9440883354, 7386101853.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరుణాలలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**వీరబల్లి, జనసముద్రం న్యూస్ మే 11:-** రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదివారం, వీరబల్లి మండలం, పెద్దవీడు గ్రామం, రెడ్డివారిపల్లె శ్రీ లక్ష్మీనరసింహ స్వామి తిరుణాల మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాయచోటి నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రార్థించడం జరిగిందన్నారు. అనంతరం ధర్మారెడ్డి మరియు ఈశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.తిరుణాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా చూడాలని తిరుణాల కమిటీ సభ్యులకు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భావనారాయణ భవన్లో జరిగిన ఏఐటియూసి కేంద్ర కమిటీ సమావేశం







**జనసముద్రం న్యూస్, మే 11, నరసరావుపేట**
11.5.2025న పిడబ్ల్యుడి వర్క్ షాప్స్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కమిటీ సమావేశం పాల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని భావనారాయణ భవన్ లో యూనియన్ అధ్యక్షులు టి. శేషయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పాల్గొని ప్రసంగిస్తూ 20వ తేదీన భారతదేశ వ్యాప్తంగా జరగబోయేటటువంటి 11 జాతీయ కార్మిక సంఘాలు మరియు జాతీయ రైతు సంఘాల పిలుపులో భాగంగా దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ నాయకులు చక్రవరం సత్యనారాయణ రాజు, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య మాట్లాడుతూ 12వ పి ఆర్ సి కి వెంటనే కమిటీ వేయాలని, పెండింగ్ లో ఉన్న డీఎ బకాయిలనును విడుదల చేయాలని, హెల్త్ బిల్లులను రవాణా బిల్లులను పెండింగ్ ఉన్న జిపిఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి మేజర్లు, మైనర్లు, బ్రాంచ్ కెనాల్సు, మెయిన్ కెనాల్ లో పూడికలు తీయించి రైతుల చివరి భూములకు నీరందే విధంగా పనులు పూర్తిచేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ యుద్ధంలో మరణించిన మురళి నాయక్ వీర జవాన్ కి అదేవిధంగా పహల్ గామా పర్యాటక కేంద్రంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన 26 మందికి ఈ సమావేశం ద్వారా రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేయడం జరిగింది. మరణం పొందినటువంటి 26 మందికి ఈ సమావేశంలో సంతాపం, జోహార్లు అర్పించడం జరిగింది. సమావేశంలో రిటైర్డ్ అయిన యూనియన్ అధ్యక్షులు టి. శేషయ్య ని అన్ని బ్రాంచీల వారు సన్మానించడం జరిగింది. ఈనెల 20వ తేదీ నుండి భారతదేశం వ్యాప్తంగా 11 కార్మిక సంఘాలు, 450 సంవత్సరాలు, రైతు సంఘాలు తలపెట్టినటువంటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని చెప్పి ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిస్తున్నాం అని ఏఐటిసి ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వీసం వెంకటేశ్వర్లు, చీమకుర్తి నుండి సుబ్బారావు, తాటికొండ శ్రీను, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సుబ్బయ్య, త్రిపురాంతకం నుండి రసూల్ ఖాన్, ఏ. శ్రీను సంతమాగులూరు నుండి కే. నిరీక్షణ రావు, ఎస్. శ్రీనివాసరావు టి.కృష్ణ సూరి మాచర్ల నుండి పి .శాంతయ్య, పిడుగురాళ్ల నుండి ఎం. సోమేశ్వరరావు, ఆర్. బ్రహ్మం దర్శి నుండి గుద్దేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఇట్లు**
**ఏఐటిసి ప్రధాన కార్యదర్శి**
**ఉప్పలపాటి రంగయ్య**

# వైసీపీ పార్టీ నుండి టీడీపీ పార్టీలోకి చేరికలు





**జనసముద్రంన్యూస్, మే 11, పల్నాడు జిల్లా, మాచర్ల, వెల్దుర్తి**
మాచర్ల మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టీడీపీ పార్టీలోకి చేరటం జరిగింది. వారందరికీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి లోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ు

# మరోసారి తన మానవతా వాదాన్ని చాటుకున్న పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**(జనసముద్రం న్యూస్ పెడన)మే11**
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్న పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరోసారి తన మానవతావాదాన్ని చాటుకున్నారు. ఆదివారం కృత్తివెన్ను మండలంలోని మచిలీపట్నం – నరసాపురం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన ఘటనపై ఆయన హుటాహుటిన స్పందించారు.ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే తాను ప్రయాణిస్తున్న వాహనాన్ని నిలిపివేసి స్వయంగా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి వైద్యులతో చరవాణి ద్వారా మాట్లాడి గాయపడిన వారికి అత్యుత్తమ చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు.మానవతా పరంగా ఆయన చూపిన స్పందన స్థానికుల హృదయాలను కదిలించింది. “ఇలాంటి నాయకులు ఉండడం నియోజకవర్గానికి గర్వకారణం” అంటూ ప్రజలు ఎమ్మెల్యేను అభినందిస్తున్నారు.

# కళ్యాణం కమనీయం శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం .





- **భక్తుల కోలాహలం నడుమ అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం.**
- **భక్తులను ఆకట్టుకున్న డీజే కోలాటం భజన.**

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ మే 11 ..**
కళ్యాణం కమనీయం రమణీయం శ్రీ శ్రీ మర్రిచెట్టు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం . భక్తుల కోలాహలం నడుమ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దండేవాండ్లపల్లె నుండి ఉత్సవ విగ్రహాలను బాణాసంచా పేలుస్తూ బ్యాండ్ తాళ మేళాల తో మార్ల రవీంద్రారెడ్డి, దండే వెంకటరమణ కుటుంబ సభ్యులు మర్రిచెట్టు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కి చేర్చారు. వేద పండితులో వెంకటనారాయణ శాస్త్రి బృందం వారిచే గణపతి పూజ , స్వస్తివాచనం, స్వామీ వారికి అభిషేకం,అలంకరణ, నవగ్రహ హోమం, స్వామీ వారి మూలమంత్ర హోమం లతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి చెంచులక్ష్మి వారి కళ్యాణోత్సవమును వేద పండితులు నిర్వహించారు. తాళిబొట్టు, పట్టు వస్త్రాలతో అలంకరించి సాంప్రదాయపద్ధంగా కళ్యాణం ను నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి ఊరేగింపు మర్రిచెట్టు, రవీందర్ నగర్ కాలనీ దండేవాండ్లపల్లి, లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలో డీజే కోలాటం నడుమ నిర్వహించారు.రెండు వేల మందికి సరిపడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేయడంతో పలువురు అభినందించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమానికి ఏర్పాటు చేసిన రథంకు సహకరించిన దాతల ను కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. చెంచు నాటకం కథ దాతలు సహకారంతో కమిటీ సభ్యులు నిర్వహించినారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ కమిటీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వై ప్రసాద్ యాదవ్, శివ శంకర్ రెడ్డి, రామచంద్ర యాదవ్,నరసింహ రాజు నాగేంద్రబాబు, బాలసుబ్రమణ్యం, శివయ్య, దేవేంద్రారెడ్డి, సుధీర్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, దండే వీరయ్య,వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# జైయగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత



**మల్కాజిగిరి, జనసముద్రంన్యూస్ ,మే 11**
జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జే ఎల్ ఎస్ ఎల్ నగర్ లో గల జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలతో పాటు కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, తిరుమల తిరుపతి దేవస్థానం స్థానిక కమిటీ సభ్యులు రమణారెడ్డి హాజరై మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న , నర్సింగ్ రావు, కిట్టు, రామచెర్ల నర్సింగ్, మల్లేష్ , రాజా, ఏపీ ప్రసాద్, సుధాకర్ మరియు రాజేష్ ఆలయ అర్చకులు రఘు కిరణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ పై భారత్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మే 11**
మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ఆదివారం రెండవ భద్రాద్రిగా పిలవబడుతున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కారణంగా భారతదేశం ఘన విజయం సాధించాలని అలాగే అక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకోవాలని ఒంటిమిట్టబిజెపి మండలాధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఆధ్వర్యంలో శ్రీ ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని అమరులైన వీర జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో పూజలు చేశారు. తదుపరి మాజీ మిలిటరీ అధికారి శ్రీకాంత్ రాజు ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గురూజీ వర్మ, అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ అరిగే రాంప్రసాద్, ఆర్ఎస్ఎస్ నాయకులు వేణుగోపాల్ రాజు ఒంటిమిట్టచెరువు ఆయకట్టు సంఘఅధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి బిజెపిమాజీ మండలాధ్యక్షుడు బాలరాజు శివరాజు జనరల్ సెక్రెటరీ మారే నరసింహ జనరల్ సెక్రెటరీ కత్తి జగదీష్ కుమార్ బిజెపి బూత్ అధ్యక్షులు అన్వేష్ కుమార్ యాదవ్ అశోక్ కుమార్ రెడ్డి శివ కుమార్ యాదవ్ ఏనుగుల బాలాంజనేయులు మండెం నాగేంద్ర రాచూరి జై కుమార్ రెడ్డి బిజెపి కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. తదుపరి భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్






**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.11)**
జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గంలోని తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ కు చెందిన తలగామ గోపాల్ కి రూ.32,500,బాబాగూడ చెందిన దాసరి బల్వంత్ రెడ్డి కి రూ.43,000 మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన టిపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ సిఎం సహాయానిధి పేద,మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు.పేద,మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రలో మెరుగైన వైద్యం నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఓసి ని అందజేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి,తూంకుంట మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,రామాలయం ధర్మకర్త గుడిసేని రామకృష్ణ,నాయకులు బాణాల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిబ్యాల గ్రామ ప్రజలు బిగ్ టీవీ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- **ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 11:-**
రాయచోటి మండల పరిధిలోని సిబ్యాల గ్రామంలో ఆదివారం బిగ్ టీవీ న్యూస్ ఛానెల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీనరసారెడ్డి పేర్కొన్నారు. బిగ్ టీవీ వారు ప్రజల సంక్షేమార్థం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాబోయే రోజులలో బిగ్ టీవీ వారు సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిగ్ టీవీ యాజమాన్యం వారు, సిబ్యాల గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ మృతికి నివాళులు అర్పించిన పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



**జనసముద్రం న్యూస్ మే 11 (పామిడి)**
పామిడి పట్టణం నందు ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందిన భారత సైనికుడు సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం కల్లి తండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ భారత పౌరుల రక్షణ కోసం మురళి నాయక్ తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా యుద్ధంలో వీరత్వం ప్రదర్శించి శత్రువులని హతమార్చి చివరికి వారి చేతిలో వీర మరణం పొందారని మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ దేవుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైరాన్ని ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.